## గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలి

### - పంచాయతీ కార్యదర్శికు విన్నవించిన సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివేశిత స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణ వ్యయం 4 లక్షల రూపాయలకు పెంచాలని సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, రైతు సంఘం తాలుకా అధ్యక్షులు డి.సుల్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం. వన్నూరమ్మ డిమాండ్‌చేశారు. గురువారం పట్టణానికిచెందిన పేదలతో కలిసి స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలోకార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 1 సెంటు చొప్పున నివేశిత స్థలాలను మంజూరు చేస్తూ నివాసయోగ్యంకాని, ఇళ్ల నిర్మాణాలకు వీలులేని ప్రాంతాల్లో ఎక్కువశాతం పట్టాలు ఇచ్చిందన్నారు. తమ వద్ద పట్టాలు ఉన్నా ఇప్పటికీ అనేక మంది లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టకుండా నిరుపయోగంగా వదిలేశారన్నారు. అలాంటి వారిని గుర్తించడంతోపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మిగిలిపోయిన పేదలకు వెంటనే నివేశిత స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిరంజీవి, పట్టణ పేదలు రమాదేవి, సుంకమ్మ, రత్నమ్మ, శంకరమ్మ, పుల్లమ్మ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు వజ్రకరూరు విద్యార్థి వంశీకృష్ణ

### - విద్యార్థిను అభినందించిన హెచ్‌ఎం, ఇంచార్జ్ హెచ్‌ఎం

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



విద్యార్థి వంశీకృష్ణను అభినందిస్తున్న ఇంచార్జ్ హెచ్‌ఎం కృష్ణనాయక్ తదితరులు

వజ్రకరూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వంశీకృష్ణ అనే విద్యార్థి జూడో అండర్-19 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణనాయక్ గురువారం తెలిపారు. ఈనెల 23, 24 తేదీల్లో చిత్తూరు జిల్లా రేణిగుంట ప్రాంతంలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి వంశీకృష్ణతో పాటు అతనికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్లు రాజేష్, శ్రీనివాసులును వారు అభినందించారు. వంశీకృష్ణ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

## రాగులపాడు ఎస్టీ బాలుర గురుకులంలో సమస్యలు పరిష్కరించాలి

### - హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



విద్యార్థులతో మాట్లాడుతున్న హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

వజ్రకరూరు మండలంలోని రాగులపాడు గ్రామంలోగల గిరిజన బాలుర గురుకులంలో నెలకొనివున్న సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయనగురుకులాన్ని సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలపై ఆరాతీశారు. ఈసందర్భంగా బి.మోహన్ నాయక్ మాట్లాడుతూ గురుకులంలో రెగ్యూలర్ ఉపాధ్యాయులకు జీతాలు సరిగ్గా అందడంలేదన్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యూలర్‌చేసి సిలబస్ పూర్తికు చర్యలు చేపట్టాలన్నారు. గురుకులంలో అసంపూర్తిగా నిలచిపోయిన మౌళిక వసతుల కల్పన పనులను పూర్తి చేసి సౌకర్యాలు మెరుగుపర్చాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సేవాసమితినాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక ఈ గ్రామ సభ

అగళి, నవంబర్ 21 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక ఈ గ్రామ సభ అని సిఎస్‌డిటి భాగ్యమ్మ అన్నారు. గురువారం ఇరిగేపల్లి, అగళి పంచాయితీ పరిధిలోని రైతులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు ఈ సభలో రైతులు తాము సుదీర్ఘంగా ఎదుర్కొంటున్న సమస్యలను వినతిరూపంలో సభలో అందజేశారు. ముఖ్యంగా రెండు లక్షల ఖాతా, చుక్కల భూమి, మిగులు భూమి, ఒకరి సర్వే నెంబర్ మరొకరికి రావడం, ఒకరి విస్తీర్ణం మరొకరి రైతుల ఆధీనంలో ఉండటం, ఖాతానెంబర్లు లేకపోవడం, ఖాతా నెంబర్‌లో విస్తీర్ణంలో తేడా తదితర సమస్యలను రైతులు గ్రామ సభలో రెవెన్యూ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి భాగ్యమ్మ, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, విఆర్ఓ చంద్రమౌళి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, శివప్ప, షౌకతలి, మాజీ సర్పంచులు శివలింగప్ప, లింగరాజు, సర్వేయర్ మారుతి, కార్తిక్ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా శంకరేశ్వర స్వామికి పూజలు

అగళి, నవంబర్ 21 ప్రభాతవార్త



పూజలు చేస్తున్న దృశ్యం

అగళి కెజిఎ గుప్తా కళాశాల యాజమాన్యం, సిబ్బంది, అధ్యాపకులు శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో అగళి శంకరేశ్వర స్వామికి గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించి, అభిషేకం, మంగళ హారతి చేయించారు. అగళి కళ్ళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం ఈ పూజల్లో పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నప్రసాదాన్నివితరణ చేశారు. ఈకార్యక్రమంలో కళాశాలకార్యదర్శి శ్రీనివాస్,కోఆర్డినేటర్ శివప్ప, ప్రిన్సిపాల్ రఘురామ్, ప్రధానోపాధ్యాయులు బద్రి,అధ్యాపకబృందం హాజరయ్యారు.

## అధికారులు లేని సదస్సు మాకు వద్దు!

### - సదస్సు నుండి వెళ్లిపోయిన ప్రజలు

అమరాపురం నవంబర్ 21 ప్రభాతవార్త




ముఖ్య అధికారులులేని రెవిన్యూ సదస్సు

మండల పరిధిలో బసవనపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో రైతుల సమస్యలు పరిష్కరించడానికి బసవనపల్లి సచివాలయం వద్ద గురువారం రెవెన్యూ అధికారులు సదస్సును ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు రైతులు తమ సమస్యలను రెవిన్యూ అధికారులకు విన్నవించుకోవడానికి సదస్సుకి విచ్చేశారు. అయితే ఈ సదస్సుకు 12 గంటలకు తహసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ రజతకుమారి ప్రజల నుండి వినతులు స్వీకరించడానికి విచ్చేశారు. తహసిల్దార్,ఆర్ఐ, సర్వేయర్, వీఆర్వో తదితర రెవిన్యూ అధికారులు హాజరుకాని సదస్సు మాకువద్దు అని సమావేశం నుండి ప్రజలు మరియు నాయకులు వెనుదిరిగారు. రెవిన్యూ పరమైన సమస్యలు అత్యధికంగా ఉన్న బసవనపల్లి పంచాయతీలో ముఖ్య అధికారులు లేకపోవడం ద్వారా తమ సమస్యలు పరిష్కారం కావని స్థానిక నాయకులు పరమేశ్వరప్ప, దాసరి రవికుమార్, ఉప్పార్లపల్లి శివకుమార్, చంద్ర నాయక్ ,రంగప్ప ,రంగస్వామి తదితరులు తెలిపారు. ఈ విషయాన్ని తహసిల్దార్ దృష్టికి సీనియర్ అసిస్టెంట్ చరవాణి ద్వారా తీసుకెళ్లారు. త్వరలో రెవిన్యూ సదస్సును బసవనపల్లిలో ఏర్పాటు చేస్తామని తహసిల్దార్ పేర్కొన్నట్లు సీనియర్ అసిస్టెంట్ ప్రజలకు, నాయకులకు తెలిపారు. గత రెండు, మూడు సంవత్సరాలుగామెటేషన్లలతో మరియు సర్వే ఫీజులు చెల్లించి ఆరు నెలలు గడిచిన కూడా సర్వే చేయలేదని ఇలాంటి అనేక రెవిన్యూ సమస్యలుఈ ప్రాంత రైతులకు ఉన్నాయని దీనిని తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని విచ్చేసినట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఫ్రీ హోల్డ్ భూముల రీ సర్వే కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ మరియు పెనుకొండ ఆర్డిఓ కార్యాలయంలో సమావేశానికి తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ,విఆర్వోలు, సర్వేయర్లు వెళ్లడంతో సదస్సుకు ముఖ్య అధికారులు రాలేకపోవడం ద్వారా రైతులకు తీవ్ర నిరాశ ఎదురైంది.

## పోస్టల్ ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు

పుట్టపర్తి టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోస్టల్ సిబ్బంది

పోస్ట్ ఆఫీసుల ద్వారా కూడా ఇకపై ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని పెనుగొండ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ విమల్ కుమార్ తెలిపారు. గురువారం పుట్టపర్తిలోని తపాలా శాఖ కార్యాలయంలో ఖాతాదారులకు,ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలు బ్యాంకులలో మాదిరి 200 రూపాయలకు ఖాతా ప్రారంభించాలన్నారు. దీంతో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎన్ పీ సి ఐ (నేషనల్ ఫెయియింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా ఖాతాదారులకు అందించడం జరుగుతుందన్నారు. బ్యాంకులో అయితే కనీసం 500 రూపాయలు నుండి 1000 రూపాయలు డిపాజిట్ చేయాలని. పోస్టల్ శాఖలో అయితే 200 రూపాయలు మాత్రమేనన్నారు. అలాగే ఎక్కడ తిరగాల్సిన పని లేకుండా ఖాతాదారులకు, లబ్ధిదారులకు పథకాలు అందుతాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి పోస్టుమాస్టర్ జైపాల్ రెడ్డి సిబ్బంది పుట్టు స్వామి, అల్లా బకాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి కళాశాలపై చర్యలు తీసుకోండి

పుట్టపర్తి టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త



విసికి వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

పుట్టపర్తి పట్టణం బీడుపల్లి సమీపంలో గల సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర అనంతపురం జేఎన్టీయూ విసి సుదర్శన్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్కృతి కళాశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను నిలువు దోపిడీ చేస్తోందన్నారు. కళాశాలలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని వీటిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. ఈ మధ్యకాలంలో కళాశాలలో విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకుని ప్రేమ సాయి అనే విద్యార్థి మృతి చెందడం పూర్తిగా యాజమాన్యం నిర్లక్ష్యమేనన్నారు. వీటన్నింటిపై విచారణ చేపట్టి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని విసిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

అగళి, నవంబర్ 21 ప్రభాతవార్త



మరుగుదొడ్ల దినోత్సవంపై ర్యాలీ

మరుగుదొడ్ల గౌరవానికి ప్రతీకలని, ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం గురించి అగళి ఉన్నతపాఠశాల విద్యార్థులు అగళి పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు మరుగుదొడ్లపై అవగాహన కల్పించనున్నట్లు వెంకటేష్ తెలిపారు. ఎంపిడిఓ యాదవేంద్ర, ఈఓఆర్డి మండల కోఆర్డినేటర్ వెంకటేష్‌బాబు, ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మరుగుదొడ్లు లేనివారు సత్వరమే మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. మరుగుదొడ్లు లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి త్వరలో మరుగుదొడ్లు మంజూరు చేయిస్తామన్నారు. మరుగుదొడ్లు లేని లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, రేషన్‌కార్డు జెరాక్స్‌లను మరుగుదొడ్లు అవసరమైన వారు వాటిని జత చేసి ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

## ముత్యాలమ్మ హుండీ లెక్కింపు

రామగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని ప్రసిద్ధి చెందిన ముత్యాలమ్మ ఆలయం హుండీని గురువారం లెక్కించారు. ఆలయ ఈఓ వెంకటేషులు, దేవాలయ ఇన్స్‌పెక్టర్ వన్నూర్‌స్వామి, స్థానిక పెద్దలు రామ్మూర్తినాయుడుల సమక్షంలో హుండీని లెక్కించారు. నాలుగు నెలల 17 రోజులకుగాను 13,15,634 ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాల్లో ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు ఉంటాయని ఈఓ తెలిపారు.

హుండీని లెక్కిస్తున్న దృశ్యం

## చేనేత ప్రగతి కోసం స్పందించిన మంత్రి సత్యకుమార్

### - రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నగేష్ హర్షం

ధర్మవరం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త



మంత్రి సత్యకుమార్‌తో గిర్రాజు నగేష్

ధర్మవరం చేనేత అభ్యున్నతి కోసం కృషి చేస్తామని అమరావతిలో కలిసి ధర్మవరం చేనేత రాష్ట్ర నాయకులు గిర్రాజు నగేష్, కోటం రవి, జి.ప్రసాద్ తదితరులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్పందించి, ధర్మవరం చేనేత పరిశ్రమ ప్రగతి కోసం కృషి చేస్తానని తెలియజేయడం పట్ల రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నగేష్ హర్షం ప్రకటించారు. ధర్మవరంలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రికి వివరించడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం పట్టు పరిశ్రమ చేసుకున్న అదృష్టం మంత్రి సత్యకుమార్ చేనేత అభివృద్ధి కోసం కృషిచేస్తానని స్పందించడం పట్ల మంత్రి సత్యకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అని గిర్రాజు నగేష్ గురువారం పేర్కొన్నారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

రామగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త



ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న డీఈఓ

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని డీఈఓ కిష్టప్ప పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని నసనకోట, కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో, 10వ తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే బోధనలను సక్రమంగావిని సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. అదే విధంగా పాఠశాలలో ప్రస్తుతం అపార్ స్టేటస్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పాఠశాలలోని వనరులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ శ్రీనివాసులు ఉన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి

రామగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త



గురవయ్యల నృత్యాలతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని పేరూరు గ్రామంలో కనకదాసు జయంతిని కరుబలు గురువారం ఘనంగా నిర్వహించారు. కనకదాసు చిత్రపటాన్ని గ్రామంలో పుర వీధులలో ఊరేగించారు.మహిళలు జ్యోతులు, బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గురవయ్యల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కనకదాసు జీవిత చరిత్రను, ఆయన సమాజసమానత్వం కోసం చేసిన కృషిని వక్తలు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు కనగానపల్లి హైస్కూల్ విద్యార్థి

కనగానపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త



విద్యార్థితో హెచ్‌ఎం అబ్బాస్, పిడి రమేష్

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల నందు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల కనగానపల్లి విద్యార్థి అండర్ 14 విభాగంలో 7వ తరగతి చదువు తున్న నాని మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారని హైస్కూల్ హెచ్‌ఎం అబ్బాస్ పిడి రమేష్ తెలిపారు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు చిత్తూరు జిల్లా అరగొండ నందు నేడు 22 తేదీ నుండి 24 తేదీ వరకునిర్వ హించడం జరుగుతాయని తెలిపారు.

## అయ్యప్ప సన్నిధిలో సిఐ శేఖర్ చేతుల మీదుగా అన్నదానం ప్రారంభం

గోరంట్ల, నవంబర్ 21 ప్రభాతవార్త



ఆలయ పూజల్లో పాల్గొన్న సిఐ



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఐ శేఖర్

పవిత్రమైన కార్తీకమాసంలో అయ్యప్పమాల వేసిన అయ్యప్ప భక్తులకు ప్రతిరోజు అన్నదానం చేపట్టాలన్న ఉద్దేశ్యంతో గురువారం గోరంట్ల పట్టణంలోని దామ రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద స్థానిక సిఐ శేఖర్ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప ఆలయం సన్నిధిలో సిఐ శేఖర్ ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప గురుస్వాములు బాలరంగయ్య, ఎంకె ఆదినారాయణ సమక్షంలో సిఐ శేఖర్ చేతుల మీదుగా నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేదపండితులు మేఘనాథశర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకటరెడ్డి, తదిరులు పాల్గొన్నారు.

## కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు నిర్ణయంపై హర్షం

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త



రాయలసీమలోని కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని శాసనసభలో తీర్మానం చేయడం పట్ల టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఫకృభాష హర్షం వ్యక్తంచేశారు. కేంద్రానికి, హైకోర్టుకు, లెటర్‌రాయాలని నిర్ణయించడం స్వాగతనీయమన్నారు. త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫకృభాష (ఫైల్‌ఫోటో)

## వైసీపీ కార్యకర్తల పై దాడి హేయమైన చర్య

### -మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు నవంబర్ 21 ప్రభాత వార్త

ఈనెల 17వ తేదీన కొత్తచెరువు నెహ్రూ సర్కిల్ నందు రాత్రి ఎనిమిది గంట సమయంలో కొడపగా నిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపి కార్యకర్తల పైన దాడి చేయడం ఒక దుర్మార్గమైన చర్యని దీనిని పూర్తి గా ఖండిస్తున్నామని పుట్టపర్తి మాజీఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు గురువారం టిడిపి నాయకులు దాడుల్లో గాయపడి ఇంటిదగ్గర చికిత్స పొందుతున్న వైసిపికార్యకర్తల గిరన్నగారి హరి, వినోద్ కుమార్‌రెడ్డి, వేల్పుల నరేంద్ర కుమార్ రెడ్డి, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి వారిని పరామర్శించారు అనంతరం దాడి జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు వారికి వారి కుటుంబ సభ్యులకి ధైర్యంగా ఉండండి అని భరోసా కల్పించారు ఇలాంటి ఘటనలకు కాలమే సమాధానం చెపుతుందన్నారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ రఘునాథ్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి కొత్తచెరువు సర్పంచ్ భర్త నాగరాజు చెవిరెడ్డి నరసింహారెడ్డి సురేందర్ రెడ్డి గంగులప్ప తదితరులు పాల్గొన్నారు

## కిశోర బాలికల్లో ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం నింపాలి - పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ

### - జిల్లాస్థాయి, మండల, గ్రామ స్థాయి లో కిషోర బాలికల వికాసం పై శిక్షణ - బాలికల్లో ఆత్మ ధైర్యం పరిపక్వత పెంపొందించాలి

కొత్తచెరువు నవంబర్ 21 ప్రభాతవార్త..




కిశోర బాలికల వికాసం శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ



శిక్షణ తరగతులకు హాజరైన వివిధ శాఖ అధికారులు

బాలికలు పాఠశాల దశ నుంచే నైతిక విలువలతో కూడిన విద్య అభ్యసించినప్పుడే వారు అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బీడుపల్లి గ్రాసమీపంలో ఉన్న సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కిశోర బాలిక ల వికాసం పై వివిధ శాఖల అధికారులు కి రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన డిసిపిఓ పిఓలు శిక్షణ తరగతులు నిర్వహించారు డిఆర్ డి ఎ నుంచి ఏపిఎం ,ఐసిడిఎస్ నుంచి సిడిపిఓలు సూపర్వైజర్లు , హెల్త్ నుంచి సి డబ్ల్యూ ఓ లు పంచాయతీ రాజ్ శాఖ నుంచి ఎంపీడీవోలు ఈ ఓ ఆర్ డి లు విద్య నుంచి కేజీబీవీ ప్రిన్సిపాల్ జూనియర్ కళాశాల నుంచి లెక్చరర్స్, సచివాలయం నుంచి మహిళా పోలీసులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో పుట్టపర్తి వారు మాట్లాడుతూ పిల్లలకు నైతికవిలువలుచెప్పి పెంచాల్సిన తల్లిదండ్రులు చెప్పడం లేదు . పిల్లలకు ఎప్పుడైతే పాఠశాల స్థాయిలోనే విలువలు చదువు యొక్క ప్రాముఖ్యత వాళ్ళు లక్ష్యం ఏదైతేఉందో వాటిదిశగా ముందుకెళ్లాలన్నారు. సుధా వరలక్ష్మి పిడి ఐసిడిఎస్ మాట్లాడుతూ కిశోర బాలికలకు శిక్షణ కార్యక్రమంలో పిల్లల యొక్క విద్య వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యం బాల్యవివాహాలు బాలలపై లైంగిక దాడులు ఆత్మ సంరక్షణ అక్రమ రవాణా మొదలగు అంశాల పైన దిష్టి రిసోర్స్ గ్రూపు మండల్ లెవల్ గ్రూప్ సభ్యులకు క్షుణ్ణంగా తెలియచేస్తారు శిక్షణ తీసుకున్న అధికారులు మీ పరిధిలో ఉన్న మండలాలలో మండల స్థాయిలో గ్రామస్థాయి అధికారులకు కూడా వీటిపైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది తద్వారా గ్రామస్థాయి అధికారులు 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలు విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల లు కళాశాల లో కూడా ఈ యొక్క వాటిపైన శిక్షణ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శ్రీ నరసయ్య పిడి డిఆర్డిఏ, శ్రీమతి సమత డిపిఓ,స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు, సిడిపిఓలు, డిస్టిక్ రిసోర్స్ పర్సన్లు శ్రీ మహేష్ డిసిపిఓ ,ప్రొటెక్షన్ ఆఫీసర్లు శ్రీ మురళీధర్ మరియు నాగలక్ష్మి నరేష్ కుమార్ డాక్టర్, డి ఆర్ డి ఏ శ్రీమతి లలిత, శ్రీమతి నజీమా ఈ వో ఆర్ డి, శ్రీమతి నాగమణి బాయ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎంపీడీవోలు లెక్చరర్లు ఏటీఎంలు మహిళా పోలీసులు కేజీబీవీ ఎస్వోలు టీచర్లు డీసీపీయూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో 26 హాస్టల్స్‌లలో 1881 దుప్పట్లు విద్యార్థులకు పంపిణీ


కొత్తచెరువు నవంబర్ 21ప్రభాతవార్త..

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి జనజీనోద్ధరణ ఆవరణంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నుంచి హిందూపూర్, కదిరి పుట్టపర్తి డివిజన్లకు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఐ శివ రంగ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ (తిళీజూవీ) లు పంపిణీ చేశారు వారి డివిజన్ పరిధిలో ఉన్న హాస్టల్లోనే 1950 విద్యార్థులకు గాను 1881 విద్యార్థులకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు సాంఘిక సంక్షేమ శాఖ లో మొత్తం 26 హాస్టల్స్ కలవు వాటిలో 12 బాలుర వసతి గృహాలు 5 బాలికల వసతి గృహాలు మొత్తం 17 ప్రీ మెట్రిక్ హాస్టల్స్ కలవు. అలాగే ఐదు బాలుర హాస్టల్స్ 4 బాలికల వసతి గృహాలు మొత్తం 9 పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ కలవు కదిరి డివిజన్ పరిధిలో 8 హాస్టల్స్, హిందూపూర్ డివిజన్ పరిధిలో 9 హాస్టల్స్ ,అలాగే పుట్టపర్తి డివిజన్ పరిధిలో తొమ్మిది హాస్టల్స్ ఉన్నాయి జిల్లాలో మొత్తం 26 సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో 24 ప్రభుత్వ హాస్టల్స్ కి పక్క భవనాలు ఉన్నాయి ధర్మవరం, హిందూపూర్ లో ఉన్న రెండు సోషల్ వెల్ఫేర్ హాస్టల్సుకి భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తున్నామన్నారు జంఖా లాలు త్వరలో వస్తాయి వచ్చిన వెంటనే విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు

## 25న అమరాపురంలో ప్రజాదర్బార్ కార్యక్రమం

### -హాజరుకానున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి

అమరాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త



టిడిపి మండల కన్వీనర్ గణేష్

అమరాపురం మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అమరాపురం తహశీల్దార్ కార్యాలయంలో ఈ నెల 25వతేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని కావునా అమరాపురం మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేయాలని ఇందులో అర్జీదారుని ఆధార్ నెంబర్, సెల్‌ఫోన్ నెంబర్ ఖచ్చితంగా నమోదు చేసి వినతులు అందచేయాలని మండల కన్వీనర్ కోరారు.

05ATP21_05ATP21.qxd 22-11-2024 AM 12:08 Page 1



# వరల్డ్ టాయిలెట్ డే సందర్బంగా అవగాహన ర్యాలీ

నల్లచెరువు, నవంబర్ 21 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలం లోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు వరల్డ్ టాయిలెట్ డే కార్యక్రమాన్ని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఈ ఓ ఆర్ డి శకుతల బాయి, స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డీనేటర్ విశ్వేశ్వర ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ర్యాలీని నిర్వహించి బస్టాండ్ కూడలి నందు మానవహారం పాటించారు. అనంతరం స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డీనేటర్ విశ్వేశ్వర మాట్లాడుతూ మన మరుగుదొడ్లు – మన గౌరవం అనే నినాదంతో గ్రామాల్లో మరుగుదొడ్లు వాడకం పై అవగాహన కలిగించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం నవంబర్ 14 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు జరుగుతుందని వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటి మరుగుదొడ్లు వాడకంపై ప్రజల్లో అవగాహన కలిగించి వ్యక్తిగత మరియు కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్



వరల్డ్ టాయిలెట్ డే సందర్బంగా విద్యార్థులచే మానవహారం పాటిస్తున్న రిసోర్స్ కో ఆర్డీనేటర్ విశ్వేశ్వర.



ర్యాలీ లో పాల్గొన్న ఈఓఆర్డి శకుంతల బాయి, స్వచ్ఛ కార్మికులు.

రెండు మరుగుదొడ్లను రంగులతో సుందరీకరిం చడంలో గ్రామ సంఘాలను ప్రోత్స హించడం తో పాటు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ మరమ్మత్తులు నిర్వహించడం, పారిశుద్ధ కార్మికులకు సన్మానాలు చేయడం, బహిరంగ మలవిసర్జనపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కలిగించి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కలిగించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్లచెరువు పంచాయతీ కార్యదర్శి నరేష్, స్వచ్ఛ భారత్ పారిశుద్య కార్మికులు అంజి, మంజుల, రాణి, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# నంబుల పూలకుంట మండల కేంద్రంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, నవంబర్ 21 ప్రభాతవార్త

నంబులపూలకుంట మండల కేంద్రంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్స వం సందర్భంగా జడ్పి స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహిం చారు. గ్రామ ప్రజలకు మరుగుదొడ్ల వాడకం, పారిశుద్ధ్యం బహిరంగమల విసర్జన ద్వారా నష్టాలు తెలియజేయడమైంది. ఇంకా వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరం ఉన్నవారు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామని తెలియజేయడమైంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అంజినప్ప, ఈఓఆర్డి మాధవరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హిమబిందు, హెచ్ఎం శిరీష, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన ఈఓఆర్డీ కామాక్షి



మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఈఓఆర్డీ కామాక్షి,పంచాయితీ కార్యదర్శి

ఆత్మకూరు నవంబర్ 21 ప్రభాతవార్త

ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయితీలో పారిశుద్ధ్యపనులను ఈఓఆర్డీ కామాక్షి గురువారం పరిశీలించారు. మండల కేంద్రంలోని అంజినేయ స్వామి దేవాలయం సమీపంలో పంచాయితీ కార్మికులు చేపడ్డుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. మురుగు కాలువ వద్ద బ్లీచింగ్ పౌడరును చలించడం జరిగిందన్నారు. డ్రైనేజ్లో మట్టి,చెత్త నిండిపోవడం గురించిన ఈఓఆర్డీ మురుగుకాలువల్లో పూడికను తొలగించాలని పారిశుద్ధ్య కార్మికులకు చెప్పారు. మురుగుకాలువల్లో ఎప్పటికప్పుడు పూడికలను తీసివేస్తూ నీరు సజావుగా సాగేలా చూసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులకు తెలిపారు. శీతాకాలం ప్రారంభ దశలో సీజనల్ వ్యాధుల తీవ్రత పెరిగె అవకాశం ఉండంతో గ్రామంలో పంచాయితీ కార్యదర్శులు పర్యటించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, దోమల నివారణ, రక్షిత తాగునీరు ట్యాంక్లను శుభ్రపరిసే విధంగా చర్యలు చెపట్టాలని పంచాయితీ కార్యదర్శులకు తెలియజేశారు. ఆత్మకూరులో గల పాత ఎస్సీ కాలనీ వద్ద నిల్వ ఉండే మురుగునీరును పరిశీలించారు. కాలనీ సమీపాన మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు రాకపోకలు సాగించడంకు ఇబ్బందిగా ఉంటుందని కాలనీ వాసులు ఈఓఆర్డీ దృష్టికి తీసుకోచ్చారు. ఈ సమస్యను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, సర్పంచ్ వరలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన మాజీ సర్పంచు రవికుమార్‌రెడ్డి

నల్లచెరువు, నవంబర్ 21 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో రవీందర్‌రెడ్డి

నల్లచెరువు మాజీ సర్పంచు రవికుమార్‌రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గ రాజకీ య పరిస్థితులపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు వివరించినట్లు చెప్పారు. వైఎస్ ఆర్‌సిపి నాయకులు కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు పార్టీ నాయకత్వం సమన్వయకర్తలను నియమించాలని వివరించినట్లు తెలిపారు. పార్టీ కార్యకర్త లకు అండడగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. పార్టీ బలోపే తానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎవరు కూడా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని పార్టీ కుటుంబ సభ్యులందరూ దైర్యంగా ఉండి అధికార పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో వాటిపై దృష్టి సారించి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని సూచించినట్లు సమాచారం.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన జూనియర్ కాలేజ్ విద్యార్థులు



రాష్ట్ర స్థాయి అండర్ 19 క్రికెట్ పోటీలకు ఎంపికైన ఆత్మకూరు జూనియర్ కాలేజ్ విద్యార్థుల్లు

ఆత్మకూరు నవంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఆత్మకూరు జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఎంపికైనట్లు జూనియర్ కాలేజ్ పి.డి లక్ష్మినారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పి.టి.సి క్రీడా ప్రాంగణంలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆత్మకూరు జూనియర్ కాలేజ్ విద్యార్థులై ఆర్.మదన్‌మోహన్‌రెడ్డి ,సి.శ్రీనాథ్‌రెడ్డి, అక్షయరెడ్డి రాష్ట్ర స్థాయి అండర్ 19 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపాల్, విద్యార్థులు, ఆర్‌డిటి క్రికెట్ శిక్షకులు రఫీ అభినందించారు.

# గుండె పోటుతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

నల్లచెరువు, నవంబర్ 21 ప్రభాతవార్త:



రహ్మతుల్ల ఫైల్ ఫోటో

నల్లచెరువు మండల పరిధిలోని అలుగుండు గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పఠాన్ రహ్మతుల్ల గుండె పోటు రావడంతో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి అప్పటికే మరణించి నట్లు దృవీకరించినట్లు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు బాబయ్య, సిఐటియు నల్లచెరువు మండల కన్వీనర్ రామకృష్ణ మృతుని స్వగ్రామునకు చేరుకొని, మృతుని పార్తివదేహానికి నివాళులర్పించి జిల్లా నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడి ఆ కుటుంబానిక అండగా ఉంటామని తెలి పారు. అదేవిధంగా ఆయన మరణం జిల్లా భవన నిర్మాణ కార్మక సంఘానికి తీరిని లోటుని పేర్కొన్నారు. 2018 నుండి ఇప్పటి వరకు జరిగిన అనేక రకాల పోరాటాలలో ఆయన పాత్ర కీలకమని ఆవేదన వ్యక్తం చేశారు.

# మహాధర్నాకు తరలిరండి
## - ఏపి రైతు సంఘం



కార్యక్రమంలో మాట్లా డుతున్న నాయకులు

యాడికి, నవంబర్ 21 ప్రభాతవార్త

ఈ నెల 26వతేదీన తలపెట్టిన మహాధర్నాకు తరలిరావాలని ఏపి రైతు సంఘం, సిపిఎం నాయకులు పేర్కొన్నారు. గురువారం ఏపి రైతు సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో జీపుజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర, విద్యుత్ సవరణ బిల్లు చట్టం రద్దు చేయాలని, రైతులకు అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలని, జిల్లా రైతులకు సరిపడా నికర జలాలు కేటాయించి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని తదితర డిమాండ్లతో ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు సూరి, ఎఐకెఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నారాయణస్వామి, సిపిఎం యాడికి మండల కార్యదర్శి బషీర్‌అహ్మద్, టౌన్ కార్యదర్శి మాయకుంట్ల మోహన్, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పమాలదారులకు భిక్ష ఏర్పాటు చేసిన అచ్చుత చంద్రశేఖర్

యల్లనూరు, నవంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అయ్యప్పమాలదారులకు గురువారం అచ్చుత చంద్రశేఖర్ భిక్ష ఏర్పాటు చేశారు. కార్తీకమాసం పురస్కరించుకుని మండల కేంద్రంలోని కోడుమూర్తి వెళ్లే దారిలో చెరువుకట్ట వద్ద వున్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వామి గురునారాయణ ఆధ్వర్యంలో పలువురు 41 రోజుల పాటు అయ్యప్ప మండల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారికి అచ్చుత చంద్రశేఖర్ భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అచ్చుత చంద్రశేఖర్ మాట్లాడుతూ అయ్యప్పమాల ధరించి నిష్టతో దీక్ష చేస్తున్న మాలదారులకు భిక్ష ఏర్పాటు చేయడం అదృష్టంగా భవిస్తున్నానని ఆయన తెలియచేశారు.

# ప్రధానమంత్రి పసల్ బీమాయోజన పథకంకు దరఖాస్తు చేసుకోండి
## -మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష

యాడికి, నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని రైతులు ప్రధానమంత్రి పసల్ బీమాయోజన పథకంకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష పేర్కొన్నారు. దీంతో తుఫానులు, కరువు, అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. ఎంపికన చేసిన పంటలు సాగుచేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులు, రైతులందరూ ఈ బీమా పథకానికి అర్హులన్నారు. ప్రీమియంలో రైతు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని బీమా కంపెనీలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నేరుగా చెల్లిస్తాయన్నారు. ఎకరానికి వేరుశనగ పంటకు 480 రూపాయలు, జొన్నపంటకు 315 రూపాయలు, మొక్కజొన్న పంటకు 525 రూపాయలు, పప్పుశగన పంటకు 450 రూపాయల ప్రీమియం చెల్లించాలన్నారు. బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకున్న రైతులు ఎంపిక చేసిన పంటలకు పంట రుణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు సిబ్బంది ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారన్నారు. బీమా మంజూరైన అనంతరం సంబంధిత బ్యాంకు రుణ ఖాతాకు పరిహారం చెల్లించబడుతుందన్నారు. రైతులు సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్, సహకార సంఘం బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా రైతుల ఆధార్, భూమి/కౌలుకార్డు, పంట వేసిన దృవపత్రాన్ని బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్‌లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణ రశీదు పొందవచ్చని పేర్కొన్నారు. పంటల బీమాకు సంబంధించి ప్రీమియం చెల్లించడానికి డిసెంబర్ 15 చివరి తేదీ అన్నారు. మండల వ్యాప్తంగా వున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 26న తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయండి



జీపుజాతలో పాల్గొన్న సిఐటియు నాయకులు

పుట్లూరు, నవంబర్ 21 ప్రభాతవార్త

ఈ నెల 26వతేదీ మంగళవారం కలెక్టరేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూరి, ఎం.కృష్ణమూర్తి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలేదన్నారు. ప్రధాని మోడి ప్రభుత్వం ఢిల్లీ రైతుల ఉద్యమం సందర్భంగా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు.

కార్పోరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టేందుకు రైతులు, కార్మికులు, ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. మోడి ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు 14,.65 లక్షల కోట్ల మాఫీ చేశారని ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు ఒక్కపైసా కూడా మాఫీ చేయలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామి పథకంలో పనులు 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం 600 ఇవ్వాలన్నారు. కార్మికలకు నెలకు కనీసవేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని భూ అతిక్రమణ చట్టం 2024 రద్దు చేయాలని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు నెల 10 వేల రూపాయల ఫించన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెద్దయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటచౌదరి, భాస్కర్, జె.పెద్దయ్య, కుళ్లాయప్ప, ఆదినారాయణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ తో వైసీపీ సీనియర్ కార్యకర్త మృతి

నల్లచెరువు, నవంబర్ 21 ప్రభాతవార్త:



అగ్గేరి వెంకట నారాయణ ఫైల్‌ఫోటో

నల్లచెరువు మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన అగ్గేరి వెంకటనారా యణ కొన్ని నెలలుగా డయాలసిస్‌తో బాధపడుతూ బుధవారం రాత్రి సమయంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల వైసీపీ నాయకులు పాల ఏకరి డైరెక్టర్ దసరామానాయుడు, గ్రామ సర్పంచ్ పంచ రత్నమ్మ భర్త ఉత్తన్న, ఎంపిటిసి భర్త రామాంజినేయులు, పోలీస్ రెడ్డప్ప, ముక్కు రామాంజి, పలువురు వైసీపీ నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి వైయస్ఆర్ పార్టీ అండదండలు ఉంటాయని, మృతుని భార్యకు ఓదార్చారు.

# పుట్టగొడుగుల్లా వెలిసిపోతున్న ఆర్ఎంపి డాక్టర్స్
## - ఎలాంటి అనుమతి లేని మెడికల్ స్టోర్స్
## - ఆర్ఎంపి మత్తులో పడుతున్న రోగులు

నంబులపూలకుంట, నవంబర్ 21 ప్రభాతవార్త

వైద్యో నారాయణ హరి.. రోగులకు స్వస్థత చేస్తే వైద్యులు దేవుడితో సమానం అంటారు. సమాజంలో ధనిక, పేద అని తేడా లేకుండా ప్రతి మానవుడికి వైద్యం అవసరం అవసరమయ్యే జనాభా తగ్గట్టు వైద్య లేనందున సర్కార్ వైద్యులు ప్రజలందరికీ సరైన సమయంలో అందుబాటు లేనందున అరకొర వైద్యం తెలిసిన వారు ఆర్ఎంపి డాక్టర్లు పుట్టగొడుగుల్లా ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి ముసుగులో తమ సొంత పరిజ్ఞానంతో రోగుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఈ పరిస్థితి మండల కేంద్రం మండల పరిధజ ఉండే కొంత మంది ఆర్ఎంపి డాక్టర్లు మెడికల్ ప్రాక్టీస్ పేరుతో చాలా మంది వైద ్యం చేస్తున్నారు. వీరిలో కొంత మంది పేరు ప్రఖ్యాతలుగాంచిన డాక్టర్ వద్ద ప్రాక్టీస్ చేసినామని ఆ సర్టిఫికెట్ తెచ్చుకొని సొంత వైద్య శాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడున్న సీజన్లలో చిన్నపాటి జ్వరం వచ్చినా రోగికి హడావుడి చేసి భయం పుట్టించి వివిధ టెస్టులు చేసి షిష్ట్ రాసి వివిధ వైరల్ ఫీవర్ అని గుర్తిస్తారు. ఆ తర్వాత గ్లూకోజ్ బాటిల్ ఎక్కించి చికిత్స చేస్తారు. కానీ వీరు బిల్లు మాత్రం వేలల్లో ఉంటుంది. ఇలా ఒకరు ఒక వారం, రోగిని మళ్లీ రావాలంటూ చెపుతారు. రోగం స్తుతిమించిపోతే ఈ రోగం చాలా ప్రమాదంగా ఉంది మా ప్రయత్నం మేము చేశాం అంటూ వాళ్ల అనుసందానం ఉన్న కార్పోరేట్ ఆసుపత్రికి పంపుతారు. ఈ విషయం మీద మండల ప్రజలు ఆర్ఎంపి డాక్టర్లకి సొంతం వైద్యం చేసే అర్హత ఉన్నది వీరికి ప్రభుత్వం వారు పర్మిషన్ ఇచ్చిందని ఆర్ఎంపి డాక్టర్ అంటే గాయాలకు మందు వేయడం కట్లు కట్టడం మాత్రమే కానీ వీరు అర్హత మించి స్థాయిలో రోగులకు వైద్యం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఆర్ఎంపి డాక్టర్లు ఏర్పాటు చేసిన ఆసుపత్రులను పరిశీలించి, ప్రజలను నకిలీ డాక్టర్ల బెడదనుంచి కాపాడాలని కోరారు.

# బిజెపి బలోపేతానికి బూత్ కమిటీలు



బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్న బిజెపి నాయకులు సోముల ప్రకాష్

ముదిగుబ్బ, నవంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ముదిగుబ్బ మండల బిజెపి కన్వీనర్ సోముల ప్రకాష్ పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు సోముల ప్రకాష్ తెలిపారు. ఈ నేపథ్యంలో తాడిమర్రి మండలం ఇన్‌చార్జ్‌గా నియమించి బూత్ కమిటీల ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం కోసం ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు చేసినట్లు తెలిపారు. ఈ ఐదేళ్ల కాలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రతి గ్రామం నుండి 50 మంది కార్యకర్తలను తయారు చేసుకోవాలని ఆయన సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్‌ఒగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్, పసుపులేటి వెంకటేష్, వడ్డే చంద్ర, ప్రసాద్, నాగేంద్ర, సంజీవరెడ్డి, నారాయణ, అనీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయినాథునికి పంచామృతాభిషేకాలు



: శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, నవంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

